


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,28 జులై 2025

8 పేజీలు


# 'ఇంటింటికీ తెలుగుదేశం'లో మంత్రి అచ్చెన్నాయుడు

**అన్నవరం,మేజర్‌న్యూస్ :** ఏడాది సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలోని వెలంపేటలో స్థానిక పార్టీ శ్రేణులు ఏడాది ఎన్.డి.ఎ. కూటమి పాలనలో జరిగిన అభివృద్ధిపై శనివారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి వ్యవసాయ, సహకార మరియు మార్కెటింగ్‌శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. పార్టీ శ్రేణులతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే సత్యప్రభ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ఏడాది పాలనపై ప్రచారం నిర్వహించారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా చేస్తున్న అభివృద్ధిని కూడా ప్రజలకు వివరిస్తూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొందరు వారి సమస్యలు ఎమ్మెల్యే సత్యప్రభ దృష్టికి తీసుకు వెళ్లారు. వాటిపరిష్కారానికికృషిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. దీనికి ముందు శ్రీవీరవెంకట సత్యనారాయణస్వామిని



అచ్చెన్నాయుడు దర్శించుకున్నారు. ఈకార్యక్రమాల్లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వత్సవాయి సూర్య నారాయణ రాజు (మీసాల రాజు), జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మెట్ల రమణ బాబు,నాయకులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జగ్గంపేట సొసైటీ చైర్మన్ బుర్రి సత్యనారాయణ ప్రమాణ స్వీకార మహోత్సవం

**–ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**

**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** జగ్గంపేట సొసైటీ చైర్మన్‌గా జగ్గంపేట మండలం నరేంద్ర పట్నం గ్రామానికి చెందిన బుర్రిసత్యనారాయణ(సత్తిబాబు) త్రిసభ్య కమిటీ సభ్యులు నంద చిరంజీవి, జనసేనపార్టీ నుంచి పాలి శెట్టి సతీష్‌లతోకలిసి ఆదివారం ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ,మాజీ సొసైటీ చైర్మన్ జ్యోతుల మణి దంపతులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. ముందుగా జ్యోతుల నవీన్ తో కలిసి వందలాది మోటార్ సైకిల్‌తో నరేంద్ర పట్నం నుంచి జగ్గంపేటరావులమ్మ తల్లిఆలయంవద్దకు చేరుకున్నారు. అక్కడ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కలిసి రావులమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుండి భారీర్యాలీగా జగ్గంపేట కో–ఆపరేటివ్ సొసైటీ వద్దకు చేరుకుని బాధ్యత స్వీకరించారు. అనంతరం సీఈఓ పాఠంశెట్టి అప్పలరాజు, సొసైటీ సిబ్బందిఘనంగా సత్కరించారు. అనంతరం గోకవరం రోడ్‌లోని కాపు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలోనికూటమి నాయకులందరూ చైర్మన్ బుర్రి సత్తిబాబును త్రిసభ్య కమిటీ సభ్యులను పూలమాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు.



ఈసందర్భంగాజ్యోతుల మణి మాట్లాడుతూ సత్తిబాబు ఆధ్వర్యంలో జగ్గంపేట సొసైటీ మరింత అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. జ్యోతులనవీన్ మాట్లాడుతూ నాకు అత్యంతఆప్తుడు,నాకు రాజకీయ సలహాలు అందించే బుర్రిసత్తిబాబు సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు సందర్భంగా ఆయనఆధ్వర్యంలోజగ్గంపేట మండలంలోని రైతులకు సకాలంలో రుణాల అందించి ఆదుకోవాలని అన్నారు. డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ

- తరువాయి 2లో..

# 11 ల్యాప్‌టాప్‌లు పట్టివేత - ఇరువురి అరెస్ట్

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం గిరిజన సంక్షేమఆశ్రమపాఠశాలలో దొంగిలింపబడిన ల్యాప్ టాప్ కంప్యూటర్లను పోలీసులు పట్టుకున్నారని రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఉత్తర్వులపై రంపచోడవరం సిఐ రవికుమార్, ఎస్ఐ వెంకటరావు ఈకేసుదర్యాప్తుచేసారని, రంపచోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నేరం జరిగిందన్నారు.



# రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్‌గా మిరియాల శిరీష దేవి

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా నియమితులైన రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఆదివారం శుభాభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే శిరీష దేవి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, రంపచోడవరం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని పలువురు ఆకాంక్ష వ్యక్తం చేసారు. ఉన్నతమైన పదవిలో ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి నియమించినందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు,యువ నాయకులు రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు కూటమి నాయకులు ధన్యవాదాలు



తెలియచేసారు. రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి గిరిజన ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని పలువురు విజ్ఞప్తి చేసారు.

# 33 మంది లబ్ధిదారులకు రూ.41.66 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**రాజమహేంద్రవరం రూరల్,మేజర్‌న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారి చేతుల మీదుగా ఆదివారం ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, "ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేప్రభుత్వ విధానాలకు ప్రతిఫలంగా ముఖ్యమంత్రి సహాయ నిధి రూపంలో ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఊరట కలిగిస్తోందన్నారు. ఈరోజు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 33 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరు చేసిన రూ.41,66,802లను అందచేయడం జరిగిందనీ తెలిపారు. నియోజక వర్గం పరిధిలో గత ఏడాది నుంచి ఇప్పటి వరకు మొత్తం 147 మంది లబ్ధిదారులకి రూ.1,88,91,144 మంజూరు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ప్రభుత్వం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు సహాయం అందించడంలో ముందుంటుందన్నారు. ఈ నిధుల ద్వారా ఎంతో మంది వైద్య సేవలు నిమిత్తం చేస్తున్న ఖర్చుల



నుంచి ఉపశమనం కలిగించే విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ఔదార్యం చూపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి లబ్ధిదారుల తరఫున మరియు నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ "మన్ కి బాత్ " సామాజిక చైత్యనానికి స్ఫూర్తి

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి



**నూజివీడు, మేజర్‌న్యూస్:** దేశంలోని వివిధ ప్రాంతాలలో నెలకొన్న అనేక కళలను, వ్యక్తుల ప్రతిభా పాటవాలను బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్న ప్రధాని మన్‌కి బాత్ కార్యక్రమం సమ సమాజ స్ఫూర్తికి అద్దం పడుతుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ (తపన) చౌదరి అన్నారు.ఆదివారం నూజివీడు బాపు నగర్ శక్తి కేంద్రంలోని 144వ బూత్‌లో జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా గారపాటి చౌదరి కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతు ప్రధాని మోదీ మనస్సులోని మాట సమాజ చైతన్యానికి మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.దశాబ్దాల నుంచి కోట్లాది మంది ప్రజలు ఈ కార్యక్రమం వీక్షించడంతో పాటు ఆయనతో కలిసి సంభాషించడం ఒక రికార్డు గా నిలిచిపోతుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పోలింగ్ బూత్ లో జన సమీకరణ చేసి ప్రధాని మన్ కి బాత్ వీక్షించే విధంగా కార్యకర్తలు కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నూజివీడు పట్టణ అధ్యక్షులు శ్రీమతి మల్లెపూడి నాగరాణి, ఏ.ఎం.సి ఛైర్మెన్ శ్రీమతి కుంపటి అరుణ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.ఆర్.కె.రంగారావు,జిల్లా నాయకులు బోను అప్పారావు, శివరాజు వసుంధరదేవి, మాటూరి రవికాంత్, ఎం. రాజశేఖర్,గోగినేని శ్రీనివాస కుమార అప్పారావు, మాగంటివాసు, భావరాజు పుల్లారావు, రాజేంద్ర ప్రసాద్,జనసేన నాయకులు సూరిశెట్టి శివ,బజారు దుర్గాప్రసాద్,ముసునూరు, అగిరిపల్లి మండల బిజెపి అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, సొంగ రంగారావు,జిల్లా కార్యవర్గ సభ్యులు పి. లాలయ్య పార్టీ నాయకులు బుర్రే శ్రీఖర్,చెన్నారావు, ఎస్. రంగారావు, దోసపాటి మల్లిఖార్జున జగదీష్, దద్దనాల రవికిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జగ్గంపేట సొసైటీ ఛైర్మన్ బుర్రి సత్యనారాయణ ప్రమాణ స్వీకార మహోత్సవం

జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో బుర్రి సత్తిబాబు ఆధ్వర్యంలో జగ్గంపేట సొసైటీ కి అన్ని విధాలాసహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. బుర్రిసత్తిబాబు మాట్లాడుతూ నాకు రాజకీయ వనమాలు నేర్పించిన గురువు జ్యోతుల నెహ్రూ సమక్షంలో సొసైటీ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయడం చాలా ఆనందంగా ఉందని సొసైటీని అన్ని విధాల అభివృద్ధి పరుస్తూ రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ సొసైటీని ప్రక్షాళన త్రిసభ్య కమిటీ సహకారంతో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట సొసైటీ జగ్గంపేట మండలంలో మామిడాడ,మల్లిసాల కాట్రావులపల్లి సొసైటీలను ఒకే సొసైటీగా చేయడం జరిగిందని అన్నారు. నూతన ఛైర్మన్ రైతులకు ఉన్న బకాయిల స్థానంలో కొత్త బకాయిలను ఇప్పించాలని ఇప్పుడు పెట్టుబడి కాలం కాబట్టి రైతులు దిగుబడి పొందిన తర్వాత బకాయలు చెల్లిస్తారనిఅన్నారు. ఈకార్య క్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అడప భరత్, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, తోట రవి, తోట గాంధీ, పుష్కర ఛైర్మన్ అడబాల భాస్కరరావు, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బుదిరెడ్ల శ్రీనివాస్, తూము కుమార్, సొసైటీ ఛైర్మన్లు, క్లస్టర్ ఇంచార్జిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, తెలుగుదేశం, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలోనే ఉత్తమ సొసైటీగా ఆలమూరు పి.ఏ.సి.ఎస్.ని తీర్చిదిద్దుతా

### నూతన సొసైటీ ఛైర్మన్ కోయ నాగ వెంకట పోతురాజు



పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :మండలంలోనే కాక, జిల్లాలోనే ఉత్తమ సొసైటీగా ఆలమూరు పి.ఏ.సి.ఎస్.ని తీర్చి దిద్దు తానని నూతన సొసైటీ ఛైర్మన్ కోయ నాగ వెంకట పోతురాజు అన్నారు.శనివారం మధ్యాహ్నం ఆలమూరు సొసైటీ వేదికగా సొసైటీ త్రి సభ్యుల కమిటీ ప్రమాణ స్వీకారంలో భాగంగా ఆయన తో పాటు సభ్యులు కడలి ఏడుకొండలు, పెనుమత్స రాఘవ రాజు ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో ఆచంట ఎమ్మెల్యే తనయులు పితాని వెంకట్, టిడిపి మండల కమిటీ అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, జనసేన మండల అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్, మండల, స్థానిక కూటమి నాయకులు, సొసైటీ రైతు సభ్యులు పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై దాడులు

### పట్టణ సీఐ బోణం ఆదిప్రసాద్, ఎస్సై బాదం శ్రీనివాస్ సారథ్యం

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం పట్టణ సిఐ గా ఇటీవల చార్జ్ తీసుకున్న సిఐ ఆది ప్రసాద్ అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్న వారిపై,విచ్చలవిడిగా రహదారులపై మద్యం సేవిస్తున్న వారిపై, గంజాయి అమ్మకాలు, వ్యభిచార గృహాలపై నిర్విరామంగా దాడులు చేస్తున్నారు. పట్టణంలోని పాతూరుప్రాంతంలో ఒకఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు పట్టణ సీఐ బోణం ఆదిప్రసాద్ తన సిబ్బందితో ఆఇంటిపైదాడులు నిర్వహిం చారు. ఈదాడుల్లో ఒక విటుడు, ఒక మహిళను, నిర్వాహ కుడుని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దాడుల్లో పట్టణ ఎస్ఐ బాదం శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నం చేసుకోబోయిన మహిళను కాపాడిన ధవళేశ్వరం పోలీసులు



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** టిడ్కో ఇళ్లలో నివాసం ఉంటున్న 28 సంవత్సరములు మహిళ తన కుటుంబ సమస్యల వల్ల మనస్థాపం చెంది తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకోబోతున్నాననీ తన బంధువులకు తెలియ పరచగా, ఆమె బంధువులు 112 కాల్ ద్వారా జిల్లా పోలీసు వారికి సమాచారం అందించారు. జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ధవళేశ్వరం ఇన్స్పెక్టర్ టి.గణేష్ వెంటనే స్పందించి ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ సిబ్బంది అయినా పిసి 2193, ఎం.వెంకటేష్ ను సంఘటన స్థలానికి వద్దకు పంపగా వెంటనే పోలీస్ వారు ఆమెను గుర్తించి సాహసోపేతంగా ఇంటి తలుపులు బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించి ఆమెను క్రిందకి దించి ఆత్మహత్యా ప్రయత్నాన్ని అడ్డుకొని, వెంటనే ఆమె బంధువుల ద్వారా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి పంపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధవళేశ్వరం ఇన్స్పెక్టర్ గణేష్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందిని మరియు కంట్రోల్ రూమ్ సిబ్బందిని అభినందించారు. ఆమె కుటుంబ సభ్యులు మాట్లాడుతూ 112 కాల్ కు వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని సాహసోపేతంగా స్పందించి మహిళను కాపాడి క్షేమంగా అప్పగించినందుకు గాను జిల్లా ఎస్పీకి, ధవళేశ్వరం పోలీస్ వారికి ధన్యవాదాలు తెలియజేసినారు.

## ఫోటో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం

**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు నియోజకవర్గ ఫోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం సాయంత్రం స్థానిక ట్రావెల్స్ బంగ్లా నందు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులుగా కసగాల శ్యాం సువర్ణరావు, నరహరశెట్టి శ్యామ్ బాబు, సంఘ అధ్యక్షుడిగా దుర్గం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా చాబెత్తిన ప్రేమ్ కిరణ్, కార్యదర్శిగా కొచ్చర సుకుమార్,ఉప కార్యదర్శిగా వాసుపల్లి సతీష్ కన్నా, కోశాధికారిగా, ఘంటసాల రామకృష్ణ, సంఘ పిఆర్‌ఓగా సభ్యులుగా కసగాల సుమంత్ బాలాజీ, కార్యవర్గ సభ్యులుగాబోడావుల నాగరాజు, పండరెడ్డి శివ వరప్రసాద్, అంబటి హర్ష వర్ధన్, బట్టేలంక అయ్యప్ప, ఏకుల వేణు, ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు. ఫోటోగ్రాఫర్ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఫోటోగ్రాఫర్స్ వృత్తిలో అందరూ కలసి సమన్వయంతో వృత్తిలో కొనసాగుతూ అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు.

### జుత్తిగ సొసైటీ పరిధిలోని రైతులకు విలువైన సేవలు ఛైర్మన్ వీరవల్లి రాంబాబు

**పెనుమంట్ర,మేజర్‌న్యూస్** :జుత్తిగ సొసైటీ పరిధిలోని రైతులకు విలువైన సేవలు అందించి, ప్రగతి పథం లో నిలుపుతానని పి.ఎ.సి.ఎస్. ఛైర్మన్ వీరవల్లి రాంబాబు అన్నారు.శనివారం సాయంత్రం స్థానిక సొసైటీ భవనం లో జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు సభ్యులు గుత్తుల శ్రీను, పోతశెట్టి వెంకటరెడ్డి ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయులు పితాని వెంకట్, మండల టి.డి.పి. అధ్యక్షులు వెలగల బుల్లిరామిరెడ్డి,క్లస్టర్ కన్వీనర్ చింతపల్లి రామకృష్ణ, స్థానిక నాయకులు వీరవల్లి సత్యనారాయణ, కూటమి నాయకులు,సొసైటీ రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై గండేపల్లి పోలీసులు దాడి

**- ముగ్గురు పేకాటరాయుల అరెస్టు**

**- 3 వేల పది రూపాయలు నగదు స్వాధీనం**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి ఎస్సై శివ నాగబాబు మరియు సిబ్బందితో గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామ శివారు ఆదివారం పేకాట రాయుళ్లు పై దాడి చేసి 3 మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద 3,010/- రూపాయలను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసి వారు అరెస్ట్ చేసినట్లు జగ్గంపేట సిఐ వై ఆర్ కే శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జగ్గంపేట సర్కిల్ పరిధిలో ఎవరైనా జూద క్రీడలకు పాల్పడిన లేదా అసాంఘిక కార్యక్రమాలు పాల్పడిన 9440796529 లేదా 100 లేదా 112 లేదా లికాకినాడ జిల్లా పోలీస్ వాట్సాప్ నంబర్ 9494933233 గాని సమాచారం తెలియ చేయాలనీ కోరుతున్నాము.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడిని కాపాడిన పోలీసులు




**బుట్టాయిగూడెంఎమేజర్‌న్యూస్:** జీవితం అనేది సమస్యల పరిష్కారానికి గమ్యస్థానమని, జీవితం ముగింపు కాదని ఎస్సై ఉమామహేశ్వర రావు తెలిపారు.మండలంలోని పైడకుల మామిడి గ్రామానికిచెందిన యండపల్లి పవన్‌కళ్యాణ్ తనప్రేమ వైఫల్యం చెందడంతో ఆత్మహత్యకు యత్నించినట్లు ఆయన తెలియజేశారు. డయల్ 112కి సమాచారం అందించటంతో అక్కడ సిబ్బంది స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల 34 నిమిషాలకు సమాచారం ఇవ్వడంతో కేవలం 15 నిమిషాల్లో కాలువ వద్దకు చేరుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న వ్యక్తిని గుర్తించి కాపాడినట్లు పేర్కొన్నారు. యువకుడికి సంఘటన స్థలంలోనే మానసిక కౌన్సిలింగ్ నిర్వహించినట్లు చెప్పారు.

అనంతరం బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు.

ప్రతి సమస్యకి పరిష్కారం ఉంటుందని ఏదైనా సమస్య వస్తే డయల్ 112కి ఫోన్ చేసి సాయాన్ని పొందవచ్చని సూచించారు.ప్రజలకు సహాయ చేసేందుకు కంట్రోల్ సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఆయన వివరించారు.

# ఘనంగా జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం







**– 'తల్లిదండ్రులే మన సర్వస్వం' అని చాటిచెప్పిన ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల వాలంటీర్లు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తమ మానవతా ధృక్పధాన్ని, తల్లిదండ్రుల మీద వాత్సల్యాన్ని చాటిచెప్పారు అని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై నాల్గవ ఆదివారం జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం జరుపుకుంటామని, ఈరోజు మన జీవితాల్లో వారి ముఖ్య స్థానాన్ని ప్రాముఖ్యతను, ప్రేమను చాటిచెప్పేరోజు అన్నారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కరుణ మాట్లాడుతూ తమ కళాశాల జాతీయ సేవాపథకం అధికారలు, వాలంటీర్లు స్థానిక గంగరాజునగర్‌లో గల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సీనియర్ సిటిజన్ హోమ్‌లో వున్న శరణార్ధులకు, నేషనల్ పేరెంట్స్ డేను పురస్కరించుకుని వృద్ధులకు పోషణార్ధం, నిర్మాహకులకు బియ్యం బస్తాలు ఇచ్చారని తెలిపారు. వాలంటీర్లుగా సమాజం పట్ల వారికి వున్న బాధ్యత, తల్లిదండ్రుల మీద పిల్లలకు వుండవలసిన బాధ్యత చాటారు అని ఆమె తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ తమ వాలంటీర్లు చిన్నవయస్సు నుండే సమాజ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందుకు అభినందిస్తూ తమ సహకారాన్ని ఎల్లప్పుడు కొనసాగిస్తామన్నారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా॥ నల్లమిల్లి శేషారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థలకు వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నా డా॥ నల్లమిల్లి సుగుణారెడ్డి ఈ సందర్భంగా మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం కార్యనిర్వహణాధికారి పి. సురేఖదేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్. సత్యవతి మరియు వాలంటీర్లను అభినందించారు.

# రెయిన్‌బో క్లబ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ



కాకినాడ, మేజర్ న్యూస్ : హెూప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు చిప్పాడ కేశవరావు గారి జయంతి సందర్భంగా.. రెయిన్ బో క్లబ్ ఆధ్వర్యంలో.. సెక్రటరీ అలై రేవతి అధ్యక్షతన ముఖ్య అతిథులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా.. పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని రెయిన్ బో చిల్డ్రన్ హెూమ్ అధ్యక్షులు లక్ష్మి నాగేంద్ర పేర్కొన్నారు. మనం ఆరోగ్యంగా ఉన్నామంటే దానికి ముఖ్య కారణం పారిశుధ్య కార్మికులే అని, ఎండని, వానని లెక్కచేయకుండా, తమ ఆరోగ్యం ఎలా ఉన్నా, అందరూ ఆరోగ్యంగా ఉండాలనే తపనతో, ధనికులు పేదవారు అని చూడకుండా ప్రతి ఇంట్లో చెత్తను సేకరించి కాకినాడను క్లీన్ సిటీగా ఉంచుతున్న పారిశుద్ధ కార్మికుల సేవలు అభినందనీయమని తెలిపారు. వారే గనక లేకపోతే ప్రతి ఒక్కరు అనారోగ్యాన్ని గురవుతారని అలాంటి వారిని తక్కువగా చూడడం సబబు కాదని అన్నారు. రెయిన్‌బో క్లబ్ సభ్యులు ఎక్కడ ఎవరికి ఏ అవసరం ఉన్నా తమ వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్నారని, పేద ప్రజలకు అండగా ఉంటూ..మరెంతో మందికి ఇలాంటి సేవలు అందిస్తూ మంచి పేరుతో ముందుకు సాగాలని చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, అలై లక్ష్మి నాగేంద్ర, వేంకటేశ్వర రావు, అలై రేవతి, అలై మణి, అలై పవన్, అలై వేణు మాధవి, అలై ఉమా దేవి, అలై శ్రీనివాస్, లోహిత, డియాన్ష్ షణ్ముఖ్, జ్యోష్మిత తదితరులు పాల్గొన్నారు.

# అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో ఘనంగా డా.ఏ.పి.జె.అబ్దుల్ కలాం జయంతి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని కాకినాడలోని వివేకానంద పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు అలై. యాళ్ళ రత్నరావు, కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ కలాం జీ జీవిత చరిత్ర యూత్‌కి స్ఫూర్తిదాయకమై, విద్య, విజ్ఞానం మరియు దేశాభివృద్ధిలో ఆయన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. క్లబ్ వవ్యస్థాపకులు అలై. దిలీప్ కుమార్ సధనాని కూడా పుష్పాంజలి ఘటించి మాట్లాడుతూ కలాం గారి జీవితం ప్రతి ఒక్కరికీ పెద్ద కలలు కని శ్రమతో ఆ సాధనకు శక్తినిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొని కలాం గారికి పూలమాలలతో నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై. కొవ్వూరి మునిరెడ్డి, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ అలై. యడవిలి మురళీధర్, అలై. సిహెచ్.కుతుంబరావు, డిస్ట్రిక్ట్ ఛైర్మన్ అలై. డి.ఎల్. శాస్త్రి, అలై. పడాల సూర్యనారాయణ రెడ్డి, అలై. చిత్తూరి వీరవర ప్రసాద్, క్లబ్ పీఆర్ఓ అలై. కేదారసెట్టి శ్రీదేవి, అలై. కేదారసెట్టి శ్రీను, అలై. నబూరి సతీష్, అలై. కుడిపూడి వెంకటేశ్వరరావు, అలై. మాలాది మనోహర్ వర్మ, అలై. మాలాది ఈశ్వరి, అలై. సెతు మాధవరావు, అలై. కోల సాయిబాబా, క్లబ్ కార్యదర్శి అలై. ధులిపూడి రామకృష్ణ, క్లబ్ కోశాధికారి అలై. దామిశెట్టి శ్రీనివాసరావు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం చివరగా కలాం స్ఫూర్తిని అనుసరించి విద్యతో కూడిన అభివృద్ధి వైపు నడవాలని ప్రతిజ్ఞతో ముగిసింది.

## ఘనంగా సిఆర్‌పిఎఫ్ 87వ వార్షికోత్సవం




**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల కేంద్రంలో గల సిఆర్‌పిఎఫ్ 212 బెటాలియన్ ప్రాంగణంలో సిఆర్‌పిఎఫ్ 87వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో, బెటాలియన్ అధికారులు మరియు సైనికులు అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం కమాండెంట్ క్వార్టర్ గార్డ్‌లో సెల్యూట్ స్వీకరించి, వివిధ రంగాలలో సిఆర్‌పిఎఫ్ సాధించిన విజయాల గురించి మరియు మార్చి 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజం అంతం గురించి చెప్పి, హాజరైన సైనికులకు స్వీట్లు పంపిణీ చేశారు. దీని తర్వాత, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరారం, పడగూడెం, కిష్టారం, పలాడి, పోటక్‌పల్లి మరియు డబ్బామార్క వంటి అన్ని బెటాలియన్ గ్రామాలలో అధికారులు మరియు జవాన్లు క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేశారు. దీనితో పాటు, కిష్టారాం మరియు డబ్బామార్కలలో సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది, దీనిలో ప్రస్తుత అధికారులు, సబార్డినేట్ అధికారులు మరియు జవాన్లతో పాటు, స్థానిక గ్రామస్తులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు మరియు ఈ చొరవను స్థానిక ప్రజలు ఎంతో అభినందించారు. ఈ సందర్భంగా, 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ, డాక్టర్ సుమిత్ సెహగల్, సెకండ్ కమాండ్ ఆఫీసర్ దినేష్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ అజయ్ ప్రతాప్, డిప్యూటీ కమాండెంట్ గౌరవ్ శర్మ మరియు అన్ని అధీన అధికారులు మరియు సైనికులు సమావేశమయ్యారు.

## పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలో 50 బాదం మొక్కలు నాటిన డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలో స్థానిక ఎంపీటీసీ, స్థానిక సర్పంచ్‌ల సహకారంతో పురుషోత్తపట్నంలోని గ్రామస్తులు కలుపుకొని సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ వద్ద నుంచి పురుషోత్తపట్నం వెళ్లే దారిలో ఎడమవైపున 50 బాదం మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన సకాలంలో వర్షాలు పడతాయి, మొక్కలు కార్బన్ డయాక్సైడ్ తీసుకొని తిరిగి ప్రాణవాయువుని ఇస్తాయి మనకి,అంతేకాకుండా పక్షులకు మరియు ఉడతలకు ఆహారముగా బాదం కాయలు మీద వుండే తొక్కు, మరియు మందు వేసవిలో కూడా మనకి ఆహ్లాదమైన చల్లని వాతావరణాన్ని కలగజేస్తాయి అని తెలిపారు. ఎక్కువ కాలం బ్రతికి మరియు తక్కువ నీటి వసతులలో బ్రతుకుతుంది కాబట్టీ ఈ మొక్కలు నాటడం ఎంపిక చేసుకున్నాను అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రవ్వ సుబ్బయ్య, మహంతి వెంకట కృష్ణాజి, డివి శంకర్రావు, వాసవి ఐ కేర్ రవితేజ, సునీల్, శ్యామ్, భోగాల వీరారెడ్డి, సారెడ్డి పెద్ద శ్రీనివాసరెడ్డి, బారెడ్డి లక్ష్మారెడ్డి, గార్లపాటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ చిన్న శ్రీనివాస్‌రెడ్డి, చుంచు వెంకటేశ్వరరావు, పుట్టి అప్పారావు, వలవల నాగేంద్ర, కొండపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఐడిఏ మరియు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యాన ప్రపంచ తల మరియు మెడ కాన్సర్ దినోత్సవం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక బోట్ క్లబ్ గ్రంథాలయ భవనంలో కాకినాడ ఐడిఏ మరియు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యాన ప్రపంచ తల మరియు మెడ కేన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రముఖ దంత వైద్యులు డా. అడ్డాల సత్యనారాయణ మరియు ప్రముఖ చెవి ముక్కు గొంతు వ్యాధుల వైద్య నిపుణులు డా.శివకుమార్చే అవగాహన కల్పించారు.కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ ప్రపంచ తల మరియు మెడ క్యాన్సర్ దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 27న జరుపుకుంటారని, ఇది తల మరియు మెడ క్యాన్సర్ గురించి అవగాహన పెంచడానికి, అలాగే నివారణ మరియు ముందస్తు గుర్తింపు కోసం చర్యలు తీసుకోవడానికి ఒక అవకాశం అని అన్నారు. తల మరియు మెడ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే విషయాలలో పొగాకు వాడటం, ఉదాహరణకు సిగరెట్లు, చుట్టలు, గుట్కా నమలడం, మద్యం సేవించడం, హెచ్‌పివి అని కూడా పిలువబడే హ్యూమన్ పాపిల్లో మావైరస్‌కు గురికావడం, గాలిలోని రసాయనాలను పీల్చడం, గాలిలోని రసాయనాలకు గురికావడం వల్ల ముక్కు మరియు సైనస్‌లలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, సూర్యరశ్మికి గురికావడం లేదా టానింగ్ లాంప్స్‌కు గురికావడం, సూర్యుడి నుండి వచ్చే అతినీలలోహిత కాంతి తల మరియు మెడ చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతున్నదని తెలిపారు.శివకుమార్ మాట్లాడుతూ ఈ కేన్సర్ అనేది కణాల పెరుగుదలతో ప్రారంభమవుతుందని, ఇవి ఆరోగ్యకరమైన శరీర కణజాలంపై దాడి చేసి నాశనం చేస్తాయని, తల మరియు మెడ క్యాన్సర్ తరచుగా నోరు, గొంతు, సైనసెస మరియు లాలాజల గ్రంథులలో ప్రారంభమయ్యే క్యాన్సర్లను సూచిస్తుందని అన్నారు. మెడలో ఒక గడ్డ లాగా ఉండటం, నోటిలో నయం కాని పుండు, గద్గద స్వరం, ముఖం, మెడ లేదా పెదవుల చర్మంపై నయం కాని పుండు, చెవి నొప్పి, నోటిలో తెలుపు మరియు ఎర్రని మచ్చలు, ప్రయత్నించకుండానే బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, వాసిరెడ్డి ఏసుదాసు, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, నగేష్, ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే శిరీష దేవి ఎంపిక పట్ల హర్షం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర గిరిజన సంక్షేమ సంఘ కమిటీ వ చైర్ పర్సన్‌గా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్‌ను నియమించడం పట్ల మండలానికి చెందిన టిడిపి పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.కమిటీ చైర్ పర్సన్‌గా శిరీషదేవిసా రథ్యంలో ఎన్నో సరికొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు, గిరిజన ప్రాంత అభివృద్ధికి చేపట్టబోయే ప్రణాళికలలో మీ ముద్ర ఉండడం మన నియోజక వర్గ ప్రజలకు గర్వకారణమన్నారు. మీరు భవిష్యత్‌లో మరిన్ని పదోన్నతులు పొంది, రాష్ట్ర మంత్రిగా కూడా మీరు సేవలందించాలని కోరుకుంటున్నాం. కమిటీ చైర్ పర్సన్‌గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, మానవ వనరుల, ఐటీ శాఖామాత్యులు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దంతలూరి శివరామచంద్ర రాజు, టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్ది రాజు, మాజీ మండల టిడిపి, సొసైటీ అధ్యక్షులుగణజాల తాతారావ్, ఏ ఎం సి చైర్మన్ లోతా లక్ష్మణరావు,ముప్పన కేశవ్, వాసం శెట్టి గంగాధర్, కోసూరి బుజ్జి చిన్నాలమ్మ,కంఠపురెడ్డి వీరబాబు, తమదాల సత్యనారాయణ,మీనవల్లి సుబ్బారావు, కోపూరి రత్నం, చెక్కా పండుబాబు, గట్టి మాణిక్యం, రాధాకృష్ణ, అనుదీప్, రేలంగి శ్రీను, గంగిరెడ్ల బుజ్జి, కోట్లింక వీరబాబు, మొండెం రాజబాబు, జట్టు మధు, పెది రెడ్లసత్తిబాబు, చిన్నారావు, లోవరాజు,తదితరులు ఎమ్మెల్యే శిరీషకు పదవి పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్‌లను వ్యతిరేకించండి




**– ప్రజలకు వామపక్షాల పిలుపు**

**– ఆగస్టు 5న ప్రజా వేదిక ఆధ్వర్యంలో**

**విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాలు జయప్రదం చేయండి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలను, స్మార్ట్ మీటర్ లను వ్యతిరేకించాలని వామపక్ష పార్టీలు ప్రజలకు పిలుపు ఇచ్చాయి. ఆదివారం ఉదయం సుందరయ్య భవన్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు అధ్యక్షతన వామపక్ష పార్టీల జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, నగర సహాయ కార్యదర్శి ఎ. భవాని, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు జె. వెంకటేశ్వర్లు, సిపిఐ( ఎంఎల్) లిబరేషన్ నాయకులు ఏగుపాటి అర్జునరావు, గొడుగు సత్యనారాయణ, ఎ.ఐ.ఎఫ్.టి.యు. జిల్లా కార్యదర్శి అంజిబాబు, ఎ.పి.ఆర్.సి.ఎస్.నాయకులు వి రాజుబాబు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వ శేషబాబ్జీ, ఎం. రాజశేఖర్, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ అత్యవసరం కాబట్టి, ప్రైవేటు కంపెనీలకు లాభాలు చేకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల చట్టం తీసుకు వచ్చిందన్నారు. అదానీ ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్‌లు బిగించాలని రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి చేస్తుందన్నారు. 2000 సంవత్సరం లో విద్యుత్ చార్జీల భారాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తెలుసన్నారు. అదే స్ఫూర్తితో వామపక్షాల పోరాటానికి సిద్ధం అవుతున్నాయన్నారు. ప్రజలంతా ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్‌లను వ్యతిరేకించాలని కోరుతున్నామన్నారు. ఆగస్టు 5న ప్రజా వేదిక ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలు జయప్రదం చేయాలన్నారు.

# భక్తులతో పోటెత్తిన వాడపల్లి

**– అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం శనివారం భక్త జనంతో పోటెత్తింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో ఏడు వారాల స్వామి దర్శనం చేసుకుని అష్టోత్తర పూజ చేసుకునే భక్తులతో ఆలయ ఆవరణ అంతా భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్నదాన భవన నిర్మాణానికి రాజమండ్రికి చెందిన ఎం.వి.రాఘవ, వారి కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. వీరికి డిప్యూటీ కమిషనర్ చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

## తాడిపూడిలో బంగారం, వెండి చోరీ

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని తాడిపూడి అల్లూరి సీతారామరాజు సెంటర్ వద్ద ఉన్న ఒక ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తలుపులు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పెనుమచ్చ వెంకట కృష్ణంరాజు అనే వ్యవసాయదారుడు ఇటీవల సొంత పనుల నిమిత్తం హైదరాబాద్ వెళ్లారు. ఆయన తిరిగి శుక్రవారం స్వగ్రామం చేరుకున్నారు. ఇంటిలోకి వెళ్లి చూసుకునేసరికి సుమారు మూడు కిలోల వెండి, ఒక కాసు బంగారం చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన ప్రాంతానికి వారు క్లూస్ టీమ్‌తో వచ్చి పరిశీలించారు. ఇటీవల కాలంలో గ్రామాల్లో చోరీలు ఎక్కువ అవ్వడంతో స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు. ఆత్రేయపురం హనుమాన్ కోవెలలో గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి డిబ్బీ పగలగొట్టి సుమారు 15 వేల వరకు నగదు దొంగిలించారు. అలాగే రైతులకు సంబంధించి మోటార్లు కోకో గింజలు వంటివి ఎత్తుకెళ్లి పోతున్నారు. ఉచ్చిలి చిన్న వసంతవాడ గ్రామంలో కొంతమంది వ్యక్తులు ఒక ఇంటిలో స్వరబడి దొంగతనం చేస్తుండగా స్థానికుల అలికిడికి పరారయ్యారు. ఇలాంటి సంఘటనలు మరి ఎన్నో చోట్ల చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసి చోరీలు జరగకుండా చూడాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర ఎస్సీ సంక్షేమ అభివృద్ధి కమిటీ సభ్యునిగా బొమ్మి ఇజ్రాయిల్



**అల్లవరం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శాసనమండలి నుండి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్‌ని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ అభివృద్ధి కమిటీ సభ్యునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ ఎస్సీ సంక్షేమానికి మరియు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా అమలు అయ్యే విధంగా చూస్తానని, ఎస్సీలకు సంబంధించిన సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని, గత ప్రభుత్వం ఇదే పదవిలో నియమించిన వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మరియు నన్ను నమ్మి ఈ బాధ్యతను అప్పగించిన ప్రస్తుత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# హిందూ ధర్మ ప్రతిబింబం హరిహర వీరమల్లు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం హరిహర వీరమల్లు ప్రత్యేక బెనిఫిట్ షోను చాణక్యచంద్రగుప్త మరియు సంగీత్ లలో ప్రదర్శించబడింది. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ నేతృత్వంలో ఈ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి ప్రకటించారు. సినిమా అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సనాతన హిందూ ధర్మ ఐకానిక్ అయిన కొణిదల పవన్ కళ్యాణ్ కటౌట్‌కు ప్రత్యేక పుష్పమాలవేసి వేద ఆశీస్సులను పండితులు చేశారు. సోమవారం ఆయుఆరోగ్యాలతో వర్ధిల్లాలని పవన్ కళ్యాణ్ పేరు మీద శివాలయంలో ప్రత్యేక పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పసుమర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు మన పూర్వీకులు ఎంత కష్టపడ్డారో ఆ అంశాలను దృశ్య రూపంలో చూపించడం సాహసోపేతమైన చర్యగా అభివర్ణించారు. నేటి తరానికి భారతీయ వేద వాఙ్మయ విషయాలు ఎంత గొప్పదో వివరించడంలో ఈ సినిమాలో చూపించడం అందరిని ఆలోచింప చేసే విధంగా ఉందన్నారు. ప్రజల కోసం ప్రజా నాయకుడు ఎంతటి కార్యక్రమానైనా చేపట్టేందుకు వెనుకంజ వేయబోరని పవన్ కళ్యాణ్ నిరూపించారని చెప్పారు.వేద పండితులు ఆకెళ్ళ మురళీకృష్ణ మాట్లాడుతూ రానున్న తరానికి మన హిందూ ధర్మం యొక్క విశిష్టతను ఈ చిత్రములో వివరించిన తీరు ప్రశంసనీయమని చెప్పారు. అన్ని దేశాలలో దాడులు జరుగుతున్నప్పటికీ మన దేశంలో హిందూ ధర్మం యొక్క గొప్పతనంతో వాటిని సమగ్రంగా నిలువరించగలుగుతున్నామని మురళీకృష్ణ అన్నారు. హిందూ సనాతన ధర్మానికి పూర్వవైభం తీసుకురావడానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కృషికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినిమాలు మరింతగా దోహదపడుతుందన్నారు.అర్చక పరిషత్ అధ్యక్షులు దివి శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ ఇటువంటి సినిమాలు విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి హిందువుపైన ఉందన్నారు. హింసను ప్రేరేపించే విధంగా అశ్లీలమైన దృశ్యాలు చూపించే సినిమాలకు భిన్నంగా హరిహర వీరమల్లు ఉందని అని చెప్పారు.

ప్రముఖ విశ్రాంతి అధ్యాపకులు పన్యాల నరసింహారావు (బుజ్జి) మాట్లాడుతూ ఇటువంటి సినిమాలు వల్ల ఎన్నో శతాబ్దాలుగా భారతీయ హిందూ సనాతన ధర్మం పరిరక్షించడంలో మన పూర్వీకులు ఎన్ని కష్టనష్టాలు ఎదుర్కొన్నారో ఈ సినిమా చూస్తున్నప్పుడు మనకు అవగాహన అవుతుంది అన్నారు. దేవతామూర్తులు వాటి విశిష్టత మరియు వేదాల యొక్క గొప్పతనం ఈ సినిమా ద్వారా మరొకసారి పరిచయం చేయడం పవన్ కళ్యాణ్ సాహసోపేతమైన కార్యక్రమం చేశారని అభినందించారు. కార్యక్రమంలో సాలిగ్రామ రాజా, సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, కందాలం రవీంద్రనాథ్, యల్లా జ్యోషుల గోపి, రాము, భీముడు, రాజనాల శంకర్, సాయిరాం శర్మ, కె.వి.సుబ్బారావు, కేశవ శర్మ, రాజేశ్వరరావు, మూర్తి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాఢ మాస జాతర మహోత్సవాల సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నాయి. దీనిలో భాగంగా ఆదివారం భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు సమర్పించుకోవడం జరిగింది. దీనిలో భాగంగా పెద్దాపురం ఐబీ బ్యాంక్ మేనేజర్ శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ అమ్మవారి దర్శనం కల్పించి, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని),రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతి వీర్, లోవ, శివ తదితరులు ఉన్నారు.

# వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం




**- వర్షాకాలంలో కరెంటు స్తంభాలకు, నేలకొరిగిన ఎలక్ట్రికల్ వైర్లకు దూరంగా ఉండండి**

**- డాక్టర్ బిఈవిఎల్ నాయుడు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వర్షాకాలంలో కరెంటు స్తంభాలకు, నేలకొరిగిన ఎలక్ట్రికల్ వైర్లకు దూరంగా ఉండలనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్.నాయుడు తెలిపారు. వర్షాకాలంలో తడిగా, చిత్తడిగా ఉండే ప్రాంతాలు, నీరు నిలువ ఉండే ప్రాంతాలు అధికంగా ఉంటాయి. కనుక ఎలక్ట్రికల్ షాక్ సెర్క్యూట్లు గురయ్యే అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులు, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపట్లఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ వర్షాకాలంలో కరెంట్ స్తంభాలకు, నేలకొరిగిన ఎలక్ట్రికల్ వైర్లకు దూరంగా ఉండలని, వర్షం పడుతున్నప్పుడు చెట్లకింద నిలబడి ఫోన్లో మాట్లాడటం వంటివి చేయరాదని, మూగజీవులు అటువైపు రాకుండా జాగ్రత్త పడాలని ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లకు వివరించారు.

వాతావరణశాఖ సూచనలు పాటించాలని తెలిపారు. తదుపరి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు కళాశాల పరిసరాలలో వారికి అవగాహన కలిగించి తగు జాగ్రత్తలు పాటించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, డి.అశ్విని, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు ఎల్ దివాకర్ రావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని రథోత్సవం



**అన్నవరం,మేజర్‌న్యూస్:** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఆది వారం శ్రీ స్వామివారి రథోత్సవ సేవ అత్యంత వైభవంగా నిర్వహిం చారు. వచ్చిన భక్తులు టికెట్ తీసుకుని స్వామివారి రథ సేవలో పాల్గొన్నారు. భక్తులు గ్రామస్తులు రథంతోపాటు రాజగోపురం చుట్టూ ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈరథోత్సవ సేవలో ఆలయ వేద పండితులు, ఆలయ అర్చకులు, అర్చకులు, దేవస్థానం ఈవో వి.సుబ్బారావు దంపతులు,ఏఈఓ, పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు, ఆలయ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, సతీష్, సూపరిడెంట్ ఐ.వి.రామారావు, పిఆర్ఓ విభాగం గణపతి, దేవస్థానం అధికారులు భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

**- ఆర్డీఓ శ్రీరమణి**




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆమె తెలిపారు.

## కొండబాబుకు జాతీయ స్థాయిలో అవార్డులు

**- చిత్రలేఖనంలో బంగారు పథకం, నగదు అందుకున్న ఉపాధ్యాయుడు**




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తున్న మిరియాల కొండ బాబుకు జాతీయ స్థాయిలో ఆర్ట్ ఎక్స్ పర్ట్ (కళా నిపుణుడు) అవార్డ్, బెస్ట్ ఆర్ట్ టీచర్ అవార్డ్ లు సాధించినట్లు స్థానిక పాఠశాల హెచ్ఎం ఏ.ఆదిలక్ష్మి తెలిపారు. జులై 27న రాజమండ్రిలో వి వి భగీరధి 125 వ పుట్టిన రోజు వేడుకలులో భాగంగా భగీరధి ఆర్ట్ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం సందర్భంగా చిత్రకారులకు, యంగ్ ఆర్టిస్టులకు జాతీయ స్థాయి ఆర్ట్ ఎగ్జిబిషన్ జరిగింది. ఈ పోటీలకు దేశం నలుమూలల నుండి చెన్నై , హైదరాబాద్, విజయవాడ, నెల్లూరు, విశాఖ పట్నం, ఖమ్మం, శ్రీ రంగపట్నం ,వరంగల్, గుడివాడ, అనకాపల్లి, రాజమండ్రి,వివిధ జిల్లాల నుండి అనేక మంది ఆర్టిస్టులు చిత్రించిన చిత్రాలు ప్రదర్శించారు.ఈ చిత్రాలలో డ్రాయింగ్ టీచర్ కొండబాబు గీసిన చిత్రానికి ఈ అవార్డులు దక్కడం గర్వకారణం అన్నారు.ఈ సందర్భంగా రాజమండ్రిలో ఈ నెల 27 న శ్రీ చందా సత్రం వేదికగా బహుమతి ప్రదానం జరిగింది. ఆర్ట్ ఎక్స్ పర్ట్ అవార్డుకు నగదు, షీల్డ్ ను స్థానిక అడిషనల్ ఎస్ పి మురళీ కృష్ణ, కొరసాల సీతా రామ స్వామి చేతుల మీదుగా అవార్డ్ ను అందుకున్నారు. అలానే బెస్ట్ ఆర్ట్ టీచర్ అవార్డ్ కు షీల్డ్, దుస్సాలువతో సత్కరించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా పిఎంసి చైర్మన్ శ్రీనివాస్, హెచ్ ఎం ఆదిలక్ష్మి, స్థానిక ఉపాధ్యాయులు కొండబాబును అభినందించారు.

# ఘనంగా ప్రభా గౌరవ సభ

– డాక్టర్ ఆలూరి విజయలక్ష్మికి ప్రభా గౌరవ పురస్కారం ప్రదానం



కాజులూరు, మేజర్ న్యూస్ : మధునాపంతుల రత్నప్రభ జయంతి, రత్నప్రభా గ్రంధాలయం ఆవిర్భావ సభ ఘనంగా జరిగింది.ఆదివారం పల్లిపాలెం లోని కామరాజు సాంస్కృతిక ప్రాంగణంలో ప్రభా గౌరవసభ ఆంధ్రీకుటీరం ప్రతినిధి మధునాపంతుల సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది ఏర్పాటు చేసిన గ్రంథాలయంకు విశేష స్పందన లభించిందని తెలిపారు.ఎంతో మంది గ్రంథాలయంకు పుస్తకాలు అందించినట్టు తెలిపారు.ప్రస్థుతం 12 వే పుస్తకాలు ఉన్నట్టు తెలిపారు. విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తిని కలిగించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.గ్రంథాలయం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రముఖ వైద్యురాలు, రచయిత్రి, సమాజ సేవకురాలు డాక్టర్ ఆలూరి విజయలక్ష్మికి సభలో ప్రభా గౌరవ పురస్కారం ప్రదానం చేశారు. మధునాపంతుల సత్యనారాయణమూర్తి,కిరణ్ మధునాపంతుల, ఎం.వి.చలపతి తదితరులు ఆమెను శాలువాలతో ఘనంగా

సత్కరించి మెమెంటో, సన్మాన పత్రం అందజేశారు.విజయలక్ష్మి సమాజసేవ, వైద్యరంగంలో చేసిన కృషిని నూకల భానుమతి వివరించారు. వైద్యురాలుగా సేవలందిస్తూనే సమాజసేవ చేసిన ఘనత విజయలక్ష్మికి దక్కుతుందన్నారు.అలాగే ప్రముఖ రచయిత, విమర్శకులు మాకినీడి సూర్య భాస్కర్ మాట్లాడుతూ సాహిత్యరంగంలో విజయలక్ష్మి చేసిన కృషిని, ఆమె రచనలను పరిచయం చేశారు.వైద్య వృత్తి నేపథ్యంగా మహిళలు, కౌమారబాలికలు గురించి ఎన్నో కథలు రాసి వారిలో చైతన్యం తీసుకురావడానికి విశేష కృషి చేసిన గొప్ప రచయిత్రి అని పేర్కొన్నారు.

అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ తనకు పురస్కారం ప్రదానం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఇష్టంగా చేసే ఏ పని అయినా కష్టంగా ఉండదని పేర్కొన్నారు.సమాజానికి సేవ చేయడం కూడా ఒక బాధ్యతగా భావించాలన్నారు.సభలో కిరణ్ మధునాపంతుల, ఎం.వి.చలపతి తదితరులు ప్రసంగించారు.పెండ్యాల కామేశ్వరరావు రచించిన పల్లిపాలెం వారి తెలుగు కథలు పుస్తకంను సభలో ఆవిష్కరించారు.అనంతరం ప్రముఖకవి జోష్యుల కృష్ణబాబు అధ్యక్షతన కవిసమ్మేళనం జరిగింది.అద్దేపల్లి ప్రభు, బొల్లోజు బాబా, అవధానుల మణిబాబు,డాక్టర్ కాళ్లకూరి శైలజ, ఎం.జానికిరామ్ చౌదరి, అద్దేపల్లి జ్యోతి, పద్మజావాణి, పొనుగుమట్ల అశోక్ కుమార్, డాక్టర్ వేదుల శిరీష, ఇందిర, రత్నాకర్, సత్య చాగంటి, శుభశ్రీ రాజన్, వుండవల్లి, తదితర కవులు తమ కవితలు వినిపించారు.కవి సమ్మేళనంలో కవులు అనేక అంశాలపై కవితలు వినిపించి ఆకట్టుకున్నారని జోష్యుల కృష్ణబాబు పేర్కొన్నారు.కవులకు మెమెంటో అందించి సత్కరించారు.ప్రముఖ కవి దాట్ల దేవదానం రాజు తదితర ప్రముఖులు సభలో పాల్గొన్నారు.

## కొమరం భీమ్ యూత్ అధ్యక్షులుగా పద్దం వెంకటకృష్ణ ఎన్నిక

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** కొమురం భీమ్ యూత్ నూతన అధ్యక్షులుగా పద్దం వెంకటకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జీలుగుమిల్లిలో కొమురం భీమ్ యూత్ సభ్యులు సమావేశం నిర్వహించినూతనకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. నూతన అధ్యక్షులుగా పద్దం వెంకటకృష్ణ, ఉపాధ్యక్షులు తామ సింగన్న దొర, కార్యదర్శి మడకం ధర్మరాజు, జాయింట్ సెక్రటరీ బోగ్గం రాంబాబు, ట్రెజరర్ లూకా రామ్ కుమార్, ఆర్గనైజింగ్ యాక్షన్ కమిటీ, కోరం బుజ్జి, మొడియం సాయి, చింతం పుల్లారావు,పర్షిక రమేష్, యుకా యశ్వంత్, మడకం తమన్న దొర,పొట్టా రాంబాబు,రాజ్ కుమార్ మడకం బుచ్చిరాజుని ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులు పద్దం వెంకటకృష్ణ తెలిపారు. నూతనంగా ఏర్పడిన కొమురం భీమ్ యూత్ కమిటీకి గిరిజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ యూత్ సభ్యులు, స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు.

# సీబీసీఎన్‌సీలో నకిలీ నియామకాలపై హైకోర్ట్ మొట్టికాయలు

**– స్టే ఇచ్చిన ప్రధాన న్యాయస్థానం**

**– కోట్ల రూపాయల దండుకున్న దాసరి యకబ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**– సీబీసీఎన్‌సి పునర్నిర్మాణ కమిటీ సభ్యుడు మాసా ఆగస్టిన్ మెషాక్ డిమాండ్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** సీబీసీఎన్‌సీ లో నకిలీ నియామకాలపై హైకోర్ట్ మొట్టికాయలు వేసింది. అడ్డగోలు నియామకాల విషయంపై ప్రధాన న్యాయస్థానం సీరియస్ అయింది. చట్టబద్ధతలేని కమిటీ ఏర్పాటు చేసుకొని నియామకాలు జరపడం ఏమిటని ప్రశ్నించింది. సీబీసీఎన్సీలో జరిగిన అక్రమాలపై సిబీఎన్‌సి పునర్నిర్మాణ కమిటీ సభ్యుడు మాసా ఆగస్టిన్ మెషాక్ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో న్యాయస్థానం అక్రమ నియామకాలు వెంటనే నిలుపుదల చేయాలని స్టే ఆర్డర్ ఇచ్చిందని ఆగస్టీన్ మెషాక్ తెలిపారు. ఉద్యోగ నియామకాలు చేపడతామని కోట్ల రూపాయల దండుకుని, నిరుద్యోగులను మోసం చేసిన దాసరి యాకోబ్, అతని అనుచరులపై చర్యలు తీసుకొని, విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సీబీసీఎన్‌సీ పునర్నిర్మాణానికి ప్రభుత్వం స్వయంగా చర్యలు తీసుకొని, న్యాయం జరిగేలా చూడాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. ఇప్పటికే సీబీసీఎన్‌సీ నకిలీ నియామకాలపై హైకోర్టు స్టే కొనసాగుతోందని, నిరుద్యోగులకు న్యాయం కోసం పోరాటం చేస్తున్నామ్మన్నారు. పునఃనవీకరణ లేకుండా 30 సంవత్సరాలుగా పరిపాలన ఏకపక్షంగా, నిరంకుశంగా సాగుతోందని ఆరోపించారు. జిల్లా రిజిస్ట్రార్, కాకినాడ వారి ప్రకారం 1994 నుండి సిబిసిఎన్‌సికి పునఃనవీకరణ జరగలేదని, ఎన్నికలు నిర్వహణకు, ప్రకటన జారీ చేసినా, ఎన్నికలు నిర్వహించకుండా, వివిధ కోర్టుల్లో కౌంటర్లు కూడా దాఖలు చేశారని విమర్శించారు. వర్గ, విభదాలు సృష్టించి, తామే అధికారులమని ప్రకటించుకుంటూ తప్పుడు మార్గంలో పదవులు పొందడానికి పోటీ పడుతూ నిబంధనలు ఉల్లంఘించారని విమర్శించారు. దాసరి యాకోబ్ తనకు తానే ట్రస్ట్ చైర్మన్, విద్యా కన్వీనర్‌గా ప్రకటించుకుని వివిధ కోర్టుల్లో కేసులు వేశారని, సీబీసీఎన్సీను చట్టవ్యతిరేకంగా నియంత్రిం చడానికి ప్రయత్నించారని ఆరోపించారు. హైకోర్టు తీర్పు ప్రకారం డబ్ల్యూ.పి. నెం.29736/2024 హైకోర్టులో వేసిన డబ్ల్యూ.పి. 29736/ 2024 కేసులో హైకోర్టు సూచనలు జారీ చేసారని వివరించారు. సీబీసీఎన్సీ బై లాస్ ప్రకారం ఎడ్యుకేషన్ కమిటీ అనే సంస్థ లేదని, అది కల్పితమైనదని, బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ మాత్రమే చట్టబద్ధమైందని తెలిపారు. బోర్డ్ అఫ్ ఎడ్యుకేషన్ ప్రకారం దాసరి యాకోబ్ విద్యా కన్వీనర్‌గా అనర్హుడుని, ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. ఈ విషయం జిల్లా కలెక్టర్, డిఈఓ, విద్యాశాఖ కమిషనర్‌కి ఇది తెలియజేశామని పేర్కొన్నారు. అందువల్ల దాసరి యాకోబ్ చట్టవ్యతిరేక నియామకాలు రద్దు చేయాలని విజ్ఞప్తి చేసారు. హైకోర్టు తీర్పు వచ్చిన తరువాత కూడా ఆయన రెండు పాఠశాలల్లో నకిలీ కరెస్పాండంట్ల ను కాకినాడ సిమ్సన్ మెమోరియల్ అప్ స్కూల్, రామచంద్రాపురం శ్రీ రాజా కాక్ షట్ ఎయిడెడ్ ప్రైమరీ స్కూల్‌లో నియమించారని విమర్శించారు. ప్రభుత్వ అధికారులకు కోర్టు తీర్పులు సమర్పించినట్టు తెలియజేసారు. పాఠశాల విద్య కమిషనర్, డిఈఓ, కలె క్టర్, ఎంఈఓ వద్దకు వ్యక్తిగతంగావెళ్లి కోర్టు ఉత్తర్వులు సమర్పించి, వీరి నియామకాలను రద్దు చేయమని విజ్ఞప్తి చేసినట్టు తెలి పారు. కాకినాడ, అమలాపురం డిఈఓ కార్యాలయాలు చట్టవిరుద్ధంగా నకిలీ నియామకాల ఆధారంగా ఎయిడెడ్ పోస్టింగ్ ప్రక్రియ ప్రారంభిం చారని అన్నారు. ఎయిడెడ్ పరీక్ష తేదీ 27.07.2025న ప్రకటన వెలువడిం దని, అనేక అభ్యంతరాల మధ్య ప్రభుత్వం ఎయిడెడ్ పోస్టులకు పరీక్ష నిర్వహణకు అదే తేదీగా ప్రకటిం చిందన్నారు. తాజాగా హైకోర్టు స్టే ఆర్డర్ –డబ్లూ.పి. నెం. 19224/ 2025 ఇచ్చిందని, న్యాయవిరుద్ధ ప్రక్రి యలపై హైకోర్టులో డబ్లూ.పి. నెం. 19224/2025 దాఖలు చేసినట్టు వివరించారు. 2025 జూలై 25న హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసి, నకిలీ నియామకాల ఆధారంగా జరుగుతున్న ఎయిడెడ్ పోస్టింగ్ ప్రక్రియపై తాత్కాలిక స్టే విధించిందని అన్నారు. దీంతో ప్రభుత్వ నియామక ప్రక్రియ ఆగిపోయిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు, న్యాయం జరగడం కోసం పోరాడుతున్న మాకు ఇది పెద్ద విజయంగా భావిస్తున్నామని తెలిపారు.

## పిఠాపురం మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులుగా రేపాక రమేష్



పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులుగా రేపాక రమేష్ ఎన్నికయ్యారు. ఆదివారం పిఠాపురం ఎస్ కన్వెన్షన్ హాల్ నందు జిల్లా ఉపాధ్యక్షులు, అడ్మినిస్ట్రేటివ్ వెలగా వెంకట నగేష్ అధ్యక్షతన ఆర్యవైశ్య కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. నూతన కమిటీ చే కాకినాడ జిల్లా అధ్యక్షులు పులవర్తి కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటామని రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ అన్నారు. కార్యదర్శిగా కంభంపాటి శ్రీరామ్, కోశాధికారిగా కంచర్ల నగేష్, ఉపాధ్యక్షులు కొల్లేపల్లి శ్రీనివాసరావు, అదనపు కార్యదర్శి చిత్తులూరి రాజా, అధనపు కోశాధికారి కొత్త శ్రీను, యు. కొత్తపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కూరగాయల విఆర్ యం కృష్ణ ,కార్యదర్శిగా సుతాపల్లి సతీష్, కోశాధికారిగా కడిమిశెట్టి వెంకటరావు, ఉపాధ్యక్షులుగా నేతి సత్యనారాయణ, అదనపు కార్యదర్శిగా చెన్నా శశిధర్, అదనపు కోశాధికారిగా కె.వి త్రిమూర్తులు, గొల్లప్రోలు మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ములుకూరి వెంకట్రాజు, కార్యదర్శి కేదార శెట్టి లక్ష్మీప్రసాద్, కోశాధికారిగా వెత్స వీర వెంకట రమణమూర్తి, ఉపాధ్యక్షులుగా గ్రంధి నాగ కృష్ణారావు ,అదనపు కార్యదర్శిగా దర్శిపూడి శ్రీధర్, అదనపు కోశాధికారిగా కేదార్ శెట్టి శ్రీధర్, మరియు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, సలహాదారులుగా మరి కొంతమందిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారిని వాసవి మాత కండువాతో సత్కరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ... ఆర్యవైశ్యులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు గ్రంధి నారాయణరావు బాబ్జి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పేరూరు గాంధీ ,ఆర్యవైశ్య మహాసభ జాయింట్ సెక్రెటరీ పెనుగొండ కామరాజు, తూర్పుగోదావరి జిల్లా సంఘం అధ్యక్షులు భక్తుల సత్తిబాబు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు వాకచర్ల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, కాకినాడ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నార్ల రత్నాజీ, జోన్ చైర్మన్ ఇమ్మడి శెట్టి నాగేంద్ర కుమార్, లలిత ఇండస్ట్రీ అధినేత కాకినాడ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మట్టే శ్రీనివాస్, గ్రంధి రాజేష్ పిఠాపురం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అధ్యక్షులు దంగేటి సత్యనారాయణమూర్తి, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు, బోడ సతీష్, కర్ణాటకపు శేషారావు, కుసుమంచి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై వివాహిత యువతి మృతి

**కొయ్యలగూడెంరూరల్, మేజర్‌న్యూస్:** వివాహిత యువతి ఉరివేసుకుని చనిపోయిన సంఘ టన మండలంలోని బోడిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. బోడుగూడెం గ్రామంలో స్థాని కుల తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అవురి అంజలి (18)కితల్లిదండ్రులు లేక పోవడంతో ఫిర్యాదుదారుడైన వరుసకు అన్నయ్య అల్లూరి జగపతి రాజుఇంటి వద్ద ఉంటూ ఇంటర్ సెకండ్ ఇయర్ వరకు చదువుకుంది. అదే గ్రామానికి చెందిన ఆవురి వెంకట కళ్యాణ్ అనే యువకుడిని ప్రేమించి గత కొంతకాలం క్రితం పెద్దల సమక్షంలో ఇద్దరు పెళ్లి చేసుకున్నారు. అంజలి అత్తగారింటి వద్ద ఉంటూ జూన్ నెలలో ఆషాడ మాసం రావడంతో అల్లూరి జగపతి రాజు వద్దకు రావడం జరిగింది . ఆషాడ మాసం ముగియడంతో అంజలిని అత్తగారింటికితీసుకుని వెళ్ళమని భర్తకు తెలియజేయగా మీరే తీసుకురండి అని కళ్యాణ్ చెప్పగా, ఆవిషయం తెలుసుకొని అంజలి మనస్థాపానికి గురైఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందిందని ఫిర్యాదుదారుడు తెలిపాడు. సంఘటనా స్థలానికి చేరుకుని పోలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల సురేష్‌బాబు,ఎస్సై చంద్రశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# బదిలీ అయిన కానూరు అగ్రహారం గ్రామ సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు అగ్రహారం గ్రామ సచివాలయంలో ఇప్పటివరకూ విధులు నిర్వహించి గ్రామానికి,గ్రామ ప్రజలకు సేవలందించి ఇప్పుడు ఉద్యోగధర్మం రీత్యా వేరే గ్రామం బదిలీ అయిన సచివాలయ సిబ్బందికి ఉద్యోగులకు జూలై 26వ తేదీ శనివారం గ్రామప్రజలు మరియు కూటమినాయకుల ఆధ్వర్యంలో చిరుసత్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకుడు హనుమంతు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2019లో సచివాలయ వ్యవస్థ కొత్తది.. క్రొత్తగా ఉద్యోగ బాధ్యతలు..నేరుగా గ్రామంలో ప్రజలతో మమేకమై ఉండడం గ్రామంలో ఒకప్రక్క అధికార వైసీపీ ప్రభుత్వ నాయకులు మరోప్రక్క బలమైన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ నాయకులు, కొత్తఉద్యోగాలు, కొత్త బాధ్యతలు అయినప్పటికీ చిన్న వయసులోనే ఎంతో చాకచక్యంగా పైఅధికారులను మెప్పించుకుని, గ్రామ ప్రజలను ఆకర్షించి అధికార ప్రతిపక్ష నేతలను సమన్వయం చేసుకుంటూ వారి వారి స్థాయిలో సమయోచితంగా శక్తిమేరకు అంకితభావంతో పనిచేసినందుకు వారు నిర్వహించిన విధులు బాధ్యతలను స్మరించికుని అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సారథ్యంలో గ్రామంలో రాజకీయ పరంగా మేము..బాధ్యతగల ప్రభుత్వ ఉద్యోగులుగా వారు..పరస్పరం చర్చించుకుని గ్రామాభివృద్ధే ధ్యేయంగా ఈ సంవత్సర కాలంలో కలిసి పనిచేసిన అభివృద్ధి మరియు సంక్షేమం ఒక మైలురాయిగా నిలిచిపోతాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా కానూరు అగ్రహారం గ్రామ సచివాలయంలో గత ఐదు సంవత్సరాలుగా పనిచేసి బదిలీ అయిన సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ సైదు రాము,అగ్రికల్చర్ అసిస్టెంట్ ఖానావత్ బద్రి,గ్రామ సర్వేయర్ కడియాల వెంకట కృష్ణ వరప్రసాద్, మత్స్య సహాయకులు లొల్ల సోమశేఖర్,విలేజ్ వెటర్నరీ అసిస్టెంట్ మెరిపే సంజయ్, విలేజ్ ఏఎన్ఎం తొర్లపాటి రాజేశ్వరీ, విలేజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పోతాబత్తుల సాయినాథ పరమేశ్వరి ,వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ వై అరుణకుమారి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, సచివాలయ ప్రస్తుత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పశువులు రవాణా చేస్తున్న వ్యాన్ చీజ్ చేసిన గండేపల్లి పోలీసులు

**- నాలుగు ఆవు దూడలు, 12 ఎద్దులు గుర్తించిన పోలీసులు**

**- ఇద్దరు వ్యక్తుల అరెస్టు**





**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి 16 నెంబర్ జాతీయ రహదారిపై ఆదివారం పశువుల తరలిస్తున్న వ్యాను గండేపల్లి పోలీసులు పట్టుకున్నారు. గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపిన వివరాల ప్రకారం గండేపల్లి వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక అశోక్ లేలాండ్ దోస్త్ వాహనంలో ఆవుల తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ వాహనంలో నాలుగు ఆవు దూడలు, 12 ఎద్దులు ఉన్నట్లు తెలిపారు. ఈ ఆవు దూడలను తుని నుండి చిలకలూరిపేటకు తరలిస్తుండగా పట్టుకుని వాహనాలు సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జాతీయ రహదారిపై గోవులు అక్రమ రవాణా పై నిగా పెట్టవలసిందిగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలతో పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహర్రాజు నేతృత్వంలో జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ ఆదేశాలతో గోవుల తరలించే వాహనాలను పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలలో గండేపల్లి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జగ్గంపేటలో వ్యభిచార గృహంపై పోలీసులు దాడి





**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేటలో వ్యభిచార గృహంపై శనివారం పోలీసులు దాడి చేశారు. జగ్గంపేట సీఐవైఆర్ కే శ్రీనివాస్, ఎస్ఐ టి.రఘు నాథరావు తమ సిబ్బందితో కలిసి వ్యభిచార గృహం పై దాడి చేసి ఒక నిర్వాహకురాలు, ఒక బాధితు రాలు, ఇద్దరు విటులను పట్టుకున్నారు. ఎక్కడైనా వ్యభిచారం నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎప్పటిక ప్పుడు మండల గ్రామాల్లో నిఘా ఉంటుందని పోలీ సులు హెచ్చరించారు. జగ్గంపేట సర్కిల్ పరిధిలో గండేపల్లి, కిర్లంపూడి, జగ్గంపేట మండలాల్లో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కొన్ని హొటల్ యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని సిఐ వైఆర్కె.శ్రీనివాస్ తెలియ జేశారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలను నిర్వహించిన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అర్జీలు meekosam.ap.gov.in పోర్టల్ లేదా 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా నమోదుకి అవకాశం

**- పిజిఆర్ఎస్ పరిష్కార స్థాయి కోసం "1100"**

**- 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ పౌర సేవలు**

**- జూలై 28 సోమవారం యధావిధిగా పిజిఆర్ఎస్**

**- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కార కోసం జిల్లా, డివిజన్ మండల స్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ జూలై 28 వ తేదీ సోమవారం యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు.

ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం ఇంటి వద్దనే"1100" మీ–కోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు మరియు నమోదైన మీ అర్జీ ప్రస్తుత స్థితీ తెలుసుకో వచ్చునని ఆమె తెలిపారు. జూలై 28 వ తేది ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను అధికారులు జిల్లా , డివిజన్, మునిసిపల్ , మండల, సచివాలయ స్థాయిలో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎవవవఎశీయఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ పోర్టల్ లేదా 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేసుకునే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. నేరుగా అర్జీలు ఇవ్వలేని వారు మీ కోసం వెబ్ సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా మీ ఫిర్యాదు నమోదు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. పౌరులకు మరింత సులభంగా సేవలు అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 95523 00009 అందుబాటులో ఉంది. ఈ నెంబర్‌ను తమ మొబైల్‌ఫోన్లలో సేవ్ చేసుకుని, ప్రజలు వాట్సాప్ ద్వారా అవసరమైన పౌర సేవలను సులభంగా పొందవచ్చని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.

# ఏలేశ్వరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా అనుసూరి నాగేశ్వరరావు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** స్థానిక లింగంపర్తి రోడ్డులో ఒక ప్రైవేట్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ బనానా ల్యాండ్ సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు రమేష్ రాజు హాజరయ్యారు. లయన్స్ క్లబ్ సభ్యులు మూడవ సారి ఏకగ్రీ వంగా అనుసూరి నాగేశ్వరరావును ఎన్నుకున్నారు. అనంతరం లయన్ రమేష్ రాజు, అధ్యక్ష, కార్యదర్శి, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రమేష్ రాజు మాట్లాడుతూ నాగేశ్వరరావు లయన్స్ క్లబ్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని,అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన అన్నారు. లయన్స్ క్లబ్ స్థాపించి 25 సంవత్సరాలు అయిందని, పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అనుసూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 2025-26 సంవత్సరంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి క్లబ్ అభివృద్ధి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గొల్లపూడి గణేష్,ట్రెజరర్ అలమండ దుర్గాప్రసాద్,సభ్యులు జ్యోతుల శ్రీనివాస్,వూర రాజబాబు,కప్పల నాగభూషణం, తాళ్లూరి గొల్లాజీరావు, కోట శ్రీనివాస చక్రవర్తి,వూర అప్పన్న బాబు,వూరా నాని,సూర్య,గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరం అంటే నేటి యువతకు తెలుసా

**- జాతీయ పర్యావరణ మిత్ర తోటకూర గంగాధర్**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సురంపాలెం ఆదిత్య విద్యాసంస్థల క్యాషియర్ జాతీయ పర్యావరణ మిత్ర తోటకూర గంగాధ ర్ ఆయన మాటలలో పోస్ట్.. పోస్టు.. గత స్మృతి పదంగా మిగిలిపోయిన ఆత్మ బంధువు...పోస్ట్... ఆ పిలుపు వినగానే ఒక్కసారిగా మన బంధువులు అందరూ మన కళ్ళ ముందు సాక్షాత్కరింపచేసే ఆ నాటి మధుర జ్ఞాపకం ఉత్తరం. ఉభయ కుశలోపరి అంటూ మొదలు పెట్టి అప్పటి సమాచారాన్ని తెలియపరుస్తూ ఇటు వైపు వారిని వావి వరుసలుతో పలకరిస్తూ చివరిగా ఇట్లు మీ భవదీయుడు అని ముగిస్తూ వీలైనంత త్వరగా మీ సమాధానం చెప్పండి. మీ జాబు కోసం యెదురు చూస్తూ ఉంటా అని మన ఆత్మీయుల క్షేమ సమాచారాలు తెలియజేస్తూ ఉత్తరం రాసేవారు తమ భావాలను ప్రేమానురాగాలు రంగరించి రాస్తే అందుకున్న వారు అంతే ప్రేమాభిమానాలు అనుభూతి పొందుతూ హృదపలకలాలో పదిలిపర్చుకునేవారు

నాటి ఉత్తరాల గుచ్చం నేటి తరానికి పరిచయమే లేని ఆత్మబంధువు. పెద బ్రహ్మదేవం మా ఇంటి చూరికి నేటికీ దీనంగా వేలాడుతూ ఉంది. ఆనాటి సంఘటనలు ఉత్తరాల ద్వారా తెలియడం సమయం పట్టిన ఆనందం ఉండేది. నేటి తరం ఆనందాలు క్షణంలో పంచుకున్న ఆనందాలు లేని పరిస్థితి. ఉత్తరాల సంఘటనలు, ఆనందాలు నేటి తరం యువత తెలియకపోవడం బాధాకరం నేటి యువతకు ఉత్తరం అంటే తెలియని చిత్రం, ఇటువంటి గత స్మృతులను నేటి యువత గుర్తుకు చేయాలని నా ఆలోచన అంటూ గంగాధర్ ఆయన మాటల్లో ఆనందాన్ని వెలిబుచ్చారు.